# COMMISSIONER OF COLLEGIATE EDUCATION
# GOVERNMENT OF ANDHRA PRADESH
## GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA
## YSR KADAPA DT.



# NEWS LETTER

## GOVERNMENT DEGREE COLLEGE
## RAJAMPETA

## APRIL 2026

NEWS LETTER TELUGUFOR THE MONTH OF APRIL-2026

“NEWS PAPERS  ARE THE WORLD’S MIRRORS”



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్




కళాశాల అధ్యాపక సిబ్బంది

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం
ప్రిన్సిపాల్
ప్రధాన సంపాదకులు

శ్రీ యన్..జయ చంద్రబాబు
IQAC కోఆర్డినేటర్, రసాయన శాస్త్ర ఉపన్యాసకులు

శ్రీ యస్. చాన్ బాష
ఆంగ్లోపన్యాసకులు
ఆంగ్ల సంచిక సంపాదకులు

శ్రీ బి.నాగరాజ,
అధ్యాపకులు, తెలుగు విభాగం

శ్రీ నరేష్ బెహేరా,
అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం
సాంకేతిక సహకారం

చందు 2nd బి.కామ్(CA)
విద్యార్థి కన్వీనర్

| నెల<br>ఏప్రిల్ | సంవత్సరం<br>2026 |
|---|---|
| Contents | Page No: |

| కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన సిబ్బంది | 05 |
| శాశ్వత రాజధానిగా అమరావతి | 05 |
| కళాశాల అకాడెమిక్ ఆడిట్ నిర్వహణ | 06 |
| విద్యార్థులకు లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ వైవా | 06 |
| వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి కార్యక్రమం నిర్వహణ | 07 |
| జువాలజీ విభాగం అధ్వర్యంలో క్విజ్ నిర్వహణ | |
| జువాలజీ సర్టిఫికేట్ కోర్సు వీడ్కోలు కార్యక్రమం | 08 |
| జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కాంపెయిన్ | 10 |
| సాహిత్యం<br>దార్శనికుడు అంబేద్కర్<br>యస్.రజిత, 1st బి.ఎ. ఎకనామిక్స్ | 09 |

## మార్చి 2026 నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

ఏప్రిల్ నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి.

| * | ఏప్రిల్-14 | | ఏప్రిల్-22 | * |
|---|---|---|---|---|
| |  | |  | |
| * | అంబేద్కర్ జయంతి | | ప్రపంచ ధరిత్రీ దినోత్సవం | * |

## 01-04-2026 కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన సిబ్బంది





కళాశాల ఆవరణలో సిబ్బంది చాన్ బాషా గారు రాజనారాయణ గారు మొక్కలు నాటారు. పర్యావరణ సమతౌల్య పరిరక్షణలో భాగంగా వారు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు.

## 02-04-2026 శాశ్వత రాజధానిగా అమరావతి







ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ రాష్ట్రపతి ఆమోదాన్ని తెలపడంతో రాష్ట్రంలో ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు బి.నాగరాజ రాజధాని యొక్క ప్రాధాన్యతను గూర్చి విద్యార్థులకు వివరించారు.

08-04-2026 కళాశాల అకాడెమిక్ ఆడిట్ నిర్వహణ







ప్రతి యేటా కళాశాలల్లో అకాడెమిక్ ఆడిట్ నిర్వహించడంలో భాగంగా ఈ యేడాది ఏప్రిల్ 8వ తేదీన కళాశాలలో ఆడిట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందినసిబ్బంది నాగముని రెడ్డి గారు, కృష్ణవేణి గారు అన్నిడిపార్టుమెంటులను సందర్శించి ఫైళ్ళను పరిశీలించారు. అనంతరం ఆడిట్ జరిపినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ కళాశాల ప్రిన్సిపాల్ పురుషోత్తమ్ గారు వీడ్కోలు సభలో వారిని దుశ్శాలువాతో సత్కరించారు.



## 13-04-2026 విద్యార్థులకు లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ వైవా






లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు కళాశాలలో వైవా నిర్వహించడం జరిగింది. కంప్యూటర్ సంబంధిత విద్యార్థులకు ఏప్రిల్ 12వ తేది, కంప్యూటరేతర విద్యార్థులకు 13వ తేదీన వైవా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తమకు కేటాయించిన విద్యార్థులతో సిబ్బంది కూడా వైవాకు హాజరయ్యారు. విద్యార్థులు తాము పూర్తి చేసిన ఇంటర్న్ షిప్ కు సంబంధించి

## 20-04-2026 జువాలజీ విభాగం అధ్వర్యంలో క్విజ్ నిర్వహణ










కళాశాలలో జువాలజీ విభాగం అధ్వర్యంలో క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జువాలజీ అధ్యాపకులు డా.చంద్రమోహన్ గారు విద్యార్థులకు "ఎంబ్రియాలజి" అనే సబ్జెక్టుపై క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరి విద్యార్థులను అయన అభినందించారు.

## 27-04-2026 వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి కార్యక్రమం నిర్వహణ




పూర్వ అమరావతి నగర నిర్మాత, సాంఘీక సంస్కర్త వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యన్.వెంకట నరసయ్య గారు మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నగర నిర్మాణాన్ని ప్రణాళికా బద్దంగా నిర్మించారని, అలాగే ఎన్నో సంస్కరణలు చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.పార్వతి గారు, బి.నాగరాజ గారు పాల్గొన్నారు

## 29-04-2026 జువాలజీ సర్టిఫికేట్ కోర్సు వీడ్కోలు కార్యక్రమం.




కళాశాలలో జువాలజీ సర్టిఫికేట్ కోర్సు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. "ఫుడ్ అండ్ న్యూట్రిషన్" అనే అంశంపై జువాలజీ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన సర్టిఫికేట్ కోర్సు పూర్తయిన సందర్భంగా కోర్సు కోఆర్డినేటర్ డా.యన్.చంద్రమోహన్ గారు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు ఈ కోర్సు యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. మానవ శరీరంలో ఆహారం మరియు పోషణ సమతౌల్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యన్.వెంకట నరసయ్య, సిబ్బంది బి.సుజాత గారు పాల్గొన్నారు.



30-04-2026 **జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కాంపెయిన్**







త్వరలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుండటంతో కళాశాల సిబ్బంది కాంపెయిన్ మొదలు పెట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది యన్.వెంకట నరసయ్య గారు, మస్తాన్ వలి గారు కళాశాలలో విద్యార్థులు చదువుటకు అవకాశం ఉన్న కోర్సుల వివరాలు, గ్రంథాలయం, యన్.సి.సి., యన్.యస్.యస్., విద్యార్థినిల భద్రత కోసం మహిళా సాధికారతా విభాగం, సి.సి. కెమెరాల ఏర్పాటు తదితర విషయాల గురించి వివరించారు.

# దార్శనికుడు అంబేద్కర్

## అంబేద్కర్ జీవిత విశేషాలు - బాల్యం



యస్.రజిత

1st బి.ఎ.(ఎకనామిక్స్)

భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన 'మౌ' అన్న గ్రామంలో రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతులకు చివరి సంతానంగా జన్మించాడు. ఇతని అసలు పేరు భీమారావు రంజీ అంబావడేకర్. ఇతని కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో అంబవాడ గ్రామంలో నివసించినందున వారు మరాఠీ నేపథ్యం కలవారు. వీరి వంశీకులు మహర్ కులానికి చెందినవారు. ఇతని తండ్రి బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారుగా పనిచేసాడు.

అంబేద్కర్ ఆరేళ్ళ వయసులోనే అశ్రద్ధ, అవగాహన లేకపోవడం, ఆర్థిక కష్టాల కారణంగా అనారోగ్యంతో తల్లి చనిపోయింది.

## అంబేద్కర్ బాల్యంలో అవమానాలు

మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ చిన్నతనంలో లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు. అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టేవారు. మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని అంబేద్కర్ క్లుప్తంగా "ప్యూన్ లేడు కనుక నీళ్ళు లేవు" అని వివరించాడు.

డబ్బులు చెల్లించే స్తోమత ఉన్నా సేవలు అందిచేవాళ్ళు ముందుకు రాకపోవడం వలన అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. అంబేద్కర్ తొమ్మిది సంవత్సరాల వయసులో మాసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి అంటరానివారని ఎడ్లబండి వాళ్ళు ఎవ్వరూ ముందుకురాకపోతే, మసూర్ స్టేషన్ మాస్టర్ సహాయంతో బండివాడికి రెండింతలు కిరాయి ఇచ్చి బండివాడు వెనుక నడువగా అంబేద్కర్ సోదరులే సొంతగా బండి తోలుకొని వెళ్లారు.

## విద్యాభ్యాసం

బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పైచదువులు చదవాలన్న పట్టుదల వల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తి చేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్ళు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు. 1915లో ఎం.ఏ., 1916లో పి.హెచ్.డి. పట్టాలను పొందాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ళ తర్వాత "ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ ఇండియా" అనే పేరుతో ప్రచురితమయ్యింది. 1917లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికి అతని వయస్సు 27 ఏళ్ళు. ఒక దళితుడు అంత గొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాల వారికి ఆశ్చర్యం కల్గించింది.

## ఉద్యోగం - కుల వివక్ష

మహారాజా శాయాజీరావ్ సంస్థానంలో సైనిక కార్యదర్శి అయ్యాడు. కాని కార్యాలయంలో నౌకర్లు కాగితాలు అతని బల్లపై ఎత్తివేసేవారు. కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రికకు సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయం చేసి అంబేద్కర్‌ని పైచదువుల కొఱకు విదేశాలకు పంపించాడు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-అట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కానీ కార్యాలయంలో జనులు కూడా అతనిని అస్పృశ్యుడుగా చూశారు.

## రాజ్యాంగ పరిషత్తు, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్

రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ "రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో ఉండిపోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా ఉంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు". అన్నాడు. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు.

## వ్యక్తిగత జీవితం

అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది.తర్వాత1948లో శారదా కబీర్ గారిని పెళ్లి చేసుకున్నారు

## బౌద్ధ ధర్మ- స్వీకారం

1956 అక్టోబరు 29 నాడు నాగపూర్ లో తలపెట్టిన బౌద్ధ ధర్మ దీక్షా సదస్సులో అంబేద్కర్, 5,00,000ల అనుచరులతో బౌద్ధ ధర్మమును స్వీకరించాడు. ముందుగా త్రిశారణం, పంచాశీల స్వీకరించి అతనితో వున్నా 5 లక్షల మందికి 22 ప్రతిజ్ఞలతో బౌద్ధ ధమ్మముని ఉపదేశించాడు. గాంధీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానిసే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరి పోసింది.

## ప్రసిద్ధ గ్రంథాల రచన

అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6 న మహాపరి నిర్వాణం చెందాడు.

భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అభినందనీయం.